# క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి అడ్లూరి

చురకలు విలేకరి, ధర్మపురి, జనవరి 14 : ధర్మపురి శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయ చైర్మన్ జక్కు రవీందర్ పద్మలు రూపొందించిన నూతన సంవత్సరం2026 క్యాలెండర్ను బుధవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆవిస్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగనభట్ల దినేష్, వెల్గటూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శైలేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నరసింహులు, ట్రస్ట్



బోర్డ్ సభ్యులు గుడ్లరవీందర్,నాయకులు కోరుట్ల సతీష్ పాల్గొన్నారు.

31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

గురువారం జనవరి 15 2026

పేజీలు 8

# వలపు వల.... దంపతుల ఎర

**- సోషల్ మీడియా వేదికగా బ్లాక్ మెయిల్ చేస్తున్న భార్యాభర్తల బాగోతాన్ని బట్టబయలు చేశారు కరీంనగర్ రూరల్ పోలీసులు**



చురకలు క్రైమ్ ప్రతినిధి, కరీంనగర్,జనవరి 14 : కరీంనగర్ రూరల్, గత రెండు సంవత్సరాల నుండి కరీంనగర్ రూరల్ మండలం లోని ఆరేపల్లిలో గల శ్రీ సాయి నివాస అపార్ట్మెంట్ లోని ఒక ఫ్లాట్లో భార్యాభర్తలు ఇద్దరూ కలిసి ఇన్స్టాగ్రామ్ లో తమ ఫోటోలను పెట్టుచు అట్టి ఫోనులో ఆమె పోస్టులు పెట్టుచు వాటిని చూసి కొంతమంది వ్యక్తులు చూసి ఆమెను ఇన్స్టాగ్రామ్ లో ఫాలో అవుతూ ఆమె నెంబరు తీసుకొని ఆమెను సంప్రదించగా డబ్బులు తీసుకొని రావాలని అయితేనే సెక్స్లో పాల్గొంటానని తన అడ్రస్ తెలుపగా దాదాపు 100 మంది వరకు కరీంనగర్ మరియు చుట్టూ ప్రక్కన ఏరియాలో నుండి కొందరు బడా వ్యాపారస్తులు మరియు యువకులు ఆమె ఉంటున్న అపార్ట్మెంట్ కు వచ్చి ఆమె భర్త అనుమతితో ఆమెతో వారు సెక్స్లో పాల్గొంటూ డబ్బులు ఇచ్చేవారు వారు సెక్స్లో పాల్గొన్న సమయంలో నగ్నంగా ఉన్నప్పుడు తన భర్త ఫోన్లో వీడియో రికార్డు చేసేవారు వారు ఇచ్చిన డబ్బులతో అపార్ట్మెంట్ ఈఎంఐ లోన్ కట్టేవారు మరియు ఒక టాటా కారు కొనుక్కొని దర్జాగా తిరుగుచుండేవారు వారి అపార్ట్మెంట్లో ఏసీలు సోఫా సెట్లు విలువైన బెడ్స్ కూడా ఉన్నవి మరియు వారు వారి దగ్గరకు వచ్చిన వారిని మీరు నగ్నంగా ఉన్న వీడియోలు మా దగ్గర ఉన్నవి, వాటిని వైరల్ చేస్తామని బెదిరిస్తూ డబ్బులు వసూలు చేసేవారు నగ్నంగా ఉన్న ఫోటోలు బయటపడితే పరువు పోతదని కొంతమంది పలుకుబడి ఉన్న వ్యక్తులు భయపడి ఇచ్చుచుండడి వారు ఒక సంవత్సరం కింద పరిచయమైన కరీంనగర్ కు చెందిన వ్యక్తి వారికి బాగా చనువుగా ఉండి ఆమె భర్తతో మందు త్రాగుతూ ఆమెతో ఎక్కువసార్లు సెక్స్లో పాల్గొనుచుండగా అతనికి మాయ మాటలు చెప్పి వారి అపార్ట్మెంట్ లోనులు మరియు కారు ఇఎంఐలు అతనితోనే కట్టించేవారు చివరకు అతని వద్ద డబ్బులు అయిపోయి కొన్ని రోజులు రాకపోగా అతనికి వాట్సాప్ కాల్స్ చేసి నీవు ఎందుకు రావడం లేదని అడిగితే నా దగ్గర డబ్బులు లేవు ఇక నన్ను మర్చిపోండి అని చెప్పగా వారిద్దరూ భార్యాభర్తలు అట్టి వ్యక్తిని మాకు ఐదు లక్షల రూపాయలు ఇవ్వు నిన్ను మర్చిపోతాము అతనికి చెప్పగా అతడు నా వద్ద డబ్బులు లేవని చెప్పగా వారు అంతటితో ఆగక నీవు 5 లక్షల రూపాయల డబ్బులు ఇవ్వకపోతే నీ వీడియోలు మీ ఇంట్లో వారికి పంపుతామని అప్పటికీ నీవు ఇవ్వకపోతే నిన్ను ఎలాగైనా చంపుతామని బెదిరించినారు అతడు చంపుతారని భయపడి ఒక లక్ష రూపాయలు ఇస్తానని అనుకొని వాటిని తీసుకొని ఒంటరిగా వారి ఇంటికి పోయి ఇస్తానని శ్రీపురం కాలనీ బోర్డు వద్ద రాపిడో బుక్ చేయడానికి ఉండగా అప్పుడే తనను బెదిరించిన ఇద్దరు భార్యాభర్తలు వారి కారులో అట్టివ్యక్తి ఇంటికి వెళదామని రాగా అతడు కనపడగా అతనిని పిలిచి డబ్బులు ఇస్తావా లేదా లేకపోతే నిన్ను ఎలాగైనా చంపుతామని బెదిరించగా సదరు వ్యక్తి చంపుతారేమో అని భయపడి తన వద్ద ఒక లక్ష రూపాయలు ఉన్నావని అవివారికి ఇచ్చి మిగతా నాలుగు లక్షలు రెండు రోజుల్లో పంపిస్తామని ఇంతవరకు దాదాపు మీకు 14 లక్షల రూపాయల వరకు ఇచ్చానని నన్ను ఏమి చేయ వద్దని వీడియోలను తీసివేయాలని




వేడుకోగా వారు 4 లక్షలు ఇవ్వకపోతే తప్పకుండా వీడియోలు బయటపెట్టి నిన్ను ఏదో విధంగా చంపుతామని బెదిరించి వెళ్ళిపోయినారు సదరు వ్యక్తి భయపడుకుంటూ తన బంధువులకు మిత్రులకు జరిగిన మొత్తం విషయాన్ని చెప్పగా వారు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయమని చెప్పగా అతడు పోలీస్ స్టేషన్కు నిన్న అనగా 13.01.2026 న ఫిర్యాదు చేసి తాను వారికి ఇచ్చిన డబ్బులు ఫోన్ పే ద్వారా పంపానని చూపించగా పోలీస్ స్టేషన్లో భార్య భర్తల ఇద్దరిపై కేసు నమోదు చేయనైనది నేరస్తుల గురించి ఏసిపి శ్రీ విజయ్ కుమార్ గారి ఆదేశానుసారం సిఐ నిరంజన్ రెడ్డి మరియు ఎస్ఐలు సిబ్బందితో రెండు గ్రూపులుగా గాలిస్తుండగా ఈరోజు ఉదయం 8 సమయమున వారిద్దరు వారి కారు నడుపుకుంటూ వచ్చుచూ టేస్టీ దాబా వద్ద ఆగి ఫోన్ మాట్లాడు తుండగా అనుమానంతో వారిని పట్టుకొని విచారించగా వారు జరిగిన విషయం మొత్తం చెప్పి నేరమును ఒప్పుకొని వారు కొన్న కారును వారు నగ్నంగా ఉన్న వీడియోలు తీసిన మొబైల్ ఫోన్ లను వారి వద్ద ఉన్న ఫిర్యాదు ఇచ్చిన చెక్కు ను చూపించగా వాటిని స్వాధీన పరుచుకొని

-2లో

# వందేళ్ల "పివి రథం"....

**-నేడు వంగర నుండి కొత్తకొండకు**



(కోరెం సుధాకర్ రెడ్డి, చురకలు ప్రతినిధి, హుజురాబాద్)

భారతరత్న మాజీ ప్రధాని దివంగత పి.వి.నరసింహారావు స్వస్థలం వంగర నుండి శత సంవత్సర వీరభద్ర రథోత్సవం భీమదేవరపల్లి మండలం కొత్తకొండకు గురువారం బయలుదేర నుంది.మధ్యాహ్నం శివసత్తుల పూనకాలు,యాదవ డోలు విన్యాసాలు, డప్పు చప్పుళ్ళు,మహిళల కోలాటాల మధ్య వైభవంగా రథం బయలుదేర నుంది.దీన్ని శతాధిక రథోత్సవంగా భక్తులు అభివర్ణిస్తున్నారు. వంగర గ్రామానికి చెందిన పాములపర్తి వెంకట రంగారావు వందల ఎకరాల భూస్వామిగా ఉండేవారు.ఆయకు ఒకే ఒక కుమార్తె.మగ సంతానం లేకపోవడంతో ఆయన భార్య రత్తమ్మ మగ సంతానం కోసం ఎన్నో దేవుళ్లను ప్రార్థించింది." తనకు సంతాన ప్రాప్తి కలిగినా..పెంపకానికి మగ బిడ్డ దొరికినా..ప్రతియేటా కొత్తకొండ జాతర సందర్భంలో వంగర నుండి కొత్తకొండ వరకు రథోత్సవం నిర్వహిస్తానని కోరిన కోరికలు తీర్చే కోరమీసాల కొత్తకొండ వీరభద్రునికి మొక్కుకొంది.దాయాదుల కుటుంబానికి చెందిన పాములపర్తి సీతారామారావు పెద్ద కుమారుడు పి.వి. నరసింహారావు ను దత్తత ఇవ్వాలని కోరగా పి.వి.తల్లి రుక్కమ్మ తొలుత నిరాకరించినా.. పెద్దల సూచన మేరకు అతి కష్టం మీద దత్తత ఇచ్చారు. ఇదంతా కొత్తకొండ వీరభద్రుని మహిమ అని ఆమె విశ్వాసం. పి.వి.నరసింహారావు దత్తత పొందామని భావించిన పాములపర్తి రంగారావు రత్తమ్మ దంపతులు ఈ రథోత్సవాన్ని నాడు వంగర నుండి కొత్తకొండకు ప్రారంభించారని పివి కుటుంబ సభ్యులు చెప్తారు. 1926 లో రథయాత్ర ప్రారంభమై నేటికి కూడా కొనసాగుతోంది. దీన్ని పి.వి.వంశస్థులు క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నారు. పి.వి.తన పెద్ద కుమారుడికి దత్తత తండ్రి పాముల పర్తి రంగారావు అని పేరు పెట్టడం ద్వారా తల్లిదండ్రుల రుణం తీర్చుకున్నట్లు చెప్తారు. పి.వి, తదనంతరం ఆయన రెండో కుమారుడు దివంగత రాజేశ్వరరావు, ఆయన తదనంతరం అయన కుమారుడు రాఘవేంద్ర కాశ్యప్, ప్రస్తుతం పి.వి.చిన్న కుమారుడు పి.వి.గ్లోబల్

-2లో

# కాంగ్రెస్ ప్రభుత్వంతో పేదల సొంతింటికల సాకారం

**-కాంగ్రెస్ హయంలో రోడ్లకు మహర్దశ**
**-కాంగ్రెస్ సర్కారులో పేదలకు ఘనంగా సంక్షేమ ఫలాలు**
**-అర్హులందరికీ ఇండ్లు మంజూరు**
**-పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణరావు**



చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 14 : పెద్దపల్లి నియోజకవర్గం లోని సుల్తానాబాద్ పట్టణంలోని 2,3,4,5 వార్డుల్లో అర్హులైన 47 మంది లబ్దిదారుల ఇందిరమ్మ ఇండ్ల నూతన నిర్మాణాలకు స్థానిక నాయకులతో కలిసి బుధవారం రోజున భూమి పూజ శంకుస్థాపనలు చేసి వారికి ఇళ్ల మంజూరు పత్రాలను పెద్దపల్లి శాసన సభ్యులు చింతకుంట విజయరమణ రావు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణరావు మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వంతో పేదల సొంతింటి కళ సాకారం అవుతోందని తెలిపారు.అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.పట్టణంలో సొంతిల్లు లేని పేద ప్రజలు అనేక మంది ఉన్నారని వారికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఇళ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి ఇంటి ఓనర్లను చేస్తామని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ పేరిట పేదలను మోసం

-2లో

## వలపు వల... దంపతుల ఎర

**మొదటి పేజీ తరువాయి...** పీఎస్ కు తీసుకొని వచ్చి వారిని రిమాండ్ నిమిత్తం తదుపరి చర్య నిమిత్తం మెజిస్ట్రేట్ గారి ముందు హాజరు పరచగా వారిని 14 రోజుల నిమిత్తం జైలుకు తరలించామని ఆదేశాలు ఇవ్వగా వారిని ఎస్కార్టులుగా తీసుకొని పోయి జైలులో అప్పగించినది – నేరస్తులైన భార్యాభర్తలది మంచిర్యాల జిల్లా  వీరికి ఒక కుమారుడు మరియు కూతురు ఉన్నారు, గత కొంతకాలంగా కరీంనగర్లో ఉంటూ ఈ వ్యవహారం జరుపుతున్నారు. మరియు ఇట్టి కేసును 24 గంటల లోపు ఛేదించి పట్టుకున్నందుకు  గాను  కరీంనగర్ రూరల్ సిబ్బంది ని కరీంనగర్ రూరల్ ఏసిపి శ్రీ విజయ్ కుమార్ అభినందించారు.

## వందేళ్ల "పివి రథం"....

**మొదటి పేజీ తరువాయి...** పౌండేషన్ చైర్మన్ పి.వి.ప్రభాకర్ రావు రథోత్సవానికి పూర్తి భాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. గతంలో ఈ రథం మూడు అంతస్తులుగా ఉండేది. పూర్తి కలపతో తయారు చేసేవారు. రథన్ని లాగేందుకు ఆరు జతల ఎద్దులను వాడేవారు. వాటిని రైతులు సమకూర్చేవారు. రథ చక్రాలను వంగరకు చెందిన రైతులు కొల్ల మల్లారెడ్డి, రాజారెడ్డి వంశస్తులు అందించే వారు. నేటికిని ఆచారం కొనసాగుతూ వస్తోంది. అయితే విద్యుత్ తీగల వల్ల రథన్ని ఒకే అంతస్తుకు కుదించారు. రథన్ని లాగేందుకు రెండు జతల ఎద్దులు వాడుతున్నారు. రవాణ వ్యవస్థ అభివృద్ధి చెందని ఆ రోజుల్లో సవారు బండ్లు మాత్రమే అందుబాటులో ఉండేది.

**వంగర టూ కొత్తకొండ**

కొత్తకొండ జాతరలో సంక్రాంతి రోజున బండ్లు తిరగడం ఒక ప్రధాన ఘట్టం. సైదాపూర్, బొమ్మకల్, రాయికల్, రంగయ్యపల్లి, వంగర గ్రామాలకు చెందిన పలువురు బండ్ల రోజే జాతరకు పయనమయ్యేవారుఅబశ్రీశ్రీ జాతరకు వెళ్లేందుకు బండ్లనే ఉపయోగించే వారు. ఆ బండ్లన్ని వంగర చేరి రథోత్సవం ప్రారంభం కాగానే  రథన్ని అనుసరించేవి. వీరభద్రుడుకి మొక్కులుగా మంచి గుమ్మడి, బెల్లం, బియ్యాన్ని భక్తులు రథలతో తీసుకువెళ్లి అందిస్తారు. రథలను రంగు రంగుల పూలతో అందంగా అలంకరించడం, దారి పొడవునా మంగళ దీపాలతో స్వాగతం పలకడం, రథన్నిలాగే ఎద్దులకు జలాభిషేకం చేయడం ఆనవాయితీగా వస్తోంది. కొత్తకొండ చేరే రథం పరిక్రమణ తరువాత రాత్రి అక్కడే బసచేసి తెల్లవారి వంగరకు తిరుగు ప్రయాణం కావడం ఆనవాయితీ. వారం రోజలుగా రథన్ని తయారు చేసే పనికి వడ్ల వెంకటేశ్వర్లు, శ్రీరామోజు మొండయ్య, సతీష్ రెడ్డి, లక్ష్మీ కాంత్, కాల్వ సురేశ్, మల్లయ్య, వెంకట రెడ్డి, బుచ్చిరెడ్డి, ఉప సర్పంచ్ రమేశ్, సుమన్ నల్లగోని సురేశ్, తిరుపతి రెడ్డి, సర్పంచ్ సృజన రమేశ్, వార్డు సభ్యులు అశోక్, సతీష్, మాజీ సర్పంచ్ రజిత గోపాల్, యువత  సహకరిస్తున్నారు.

**రథంబండి ఒక అనుభూతి**

**పి.వి.సోదరుడు మనోహర్ రావు..**

ఇప్పుడు నా వయస్సు 92. నా బాల్యంలో నాతో పాటు నా సోదరుడు మాధవ రావు రథం మీదే కొత్తకొండ జాతరకు వెళ్లేవారం. మా ఇలవేల్పు వెంకన్న, వీరభద్రుడు. మా కుటుంబానికి చెందిన చాలా శుభకార్యాలు వీరభద్ర సన్నిధిలో జరిగాయి. దీనిని శతాధిక రథోత్సవం వందేళ్లుగా మా అన్న పి.వి.కుటుంబం నిర్వహిస్తుంది.

**రథోత్సవం జయప్రదం చేయాలి**

**పి.వి.ప్రభాకర్ రావు, పి.వి.మదన్ మోహన్**

శతాధిక రథం వీరభద్ర రథోత్సవం గురువారం మధ్యాహ్నం  పన్నెండు గంటలకు పి.వి.మ్యూజియం ప్రాంగణంలో ప్రారంభమవుతుంది. ఈ వేడుక కొత్తకొండ వరకు కొనసాగుతుంది. దీన్ని విజయవంతం చేయాలి. తరతరాలుగా వస్తున్న తమ వంశస్తులు ఆచారాన్ని కొనసాగిస్తున్నాం. వచ్చే తరాలకు యువతకు ఈ వేడుక విశిష్టత తెలియజేయాలి. ఇది గొప్ప అనుభూతి.

## 3 టౌన్ సిఐ బదిలీ

**చురకలు క్రైమ్ ప్రతినిధి,కరీంనగర్, జనవరి 14 :** కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని మూడవ పట్టణ పోలీస్ ఇన్స్పెక్టర్  జాన్ రెడ్డి నిజామాబాద్  జిల్లా ఆర్మూర్ కు  బదిలీ పై వెళ్ళారు.

## పాటీమీద హనుమాన్ ఆలయంలో ఎడ్లబండ్లతో ప్రత్యేక పూజలు

**(కోరెం సుధాకర్ రెడ్డి, చురకలు ప్రతినిధి, హుజురాబాద్)**

పాడి పంటలు సమృద్ధిగా పండాలని, రైతులకు మంచి దిగుబడి రావాలని ఆకాంక్షిస్తూ పాటీమీద హనుమాన్ ఆలయంలో రైతులు ఎడ్లబండ్లను ఆలయం చుట్టూ తిప్పి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయంలో శాస్త్రోక్తంగా పూజలు, హెూమాలు నిర్వహించగా గ్రామ రైతులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు తిరుమలయ్య గారు, ప్రదీప్ అయ్య గారు, ఆలయ కమిటీ సభ్యులు గందె శ్రీనివాస్, అపరాజ ముత్యంరాజు, గుంటి ఆంజనేయులు గారు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ పూజలతో గ్రామంలో సుభిక్షం, శాంతి నెలకొంటాయని భక్తులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# క్షణికావేశంలో ప్రాణాలమీదకు

**-పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య యత్నం**

**-చికిత్స పొందుతూ యువకుని మృతి**



**చురకలు,విలేఖరి, వెల్గటూర్, జనవరి 14 :** చెడు అలవాట్లకు బానిసై డబ్బుల కోసం ఇంటివారిని బెదిరిస్తూ ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకునే క్రమంలో నిజంగానే ఒంటికి నిప్పంట్టుకొని తీవ్రగాయాలపాలై ఆసుపత్రిలో చికిత్సపొందుతూ ఓ యువకుడు మృతిచెందిన ఘటన జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం స్థంభంపల్లి లోచోటుచేసుకుంది. స్థంభపల్లికి చెందిన బాలాటి శివ 18 తండ్రి మరణించడంతో తాత, తల్లి పోషణపై ఆదారపడి జీవిస్తున్నా డు.ఈయన చదువు మధ్యలోనే  ఆపేసి జులాయిగా తిరుగుతూ మద్యం, గంజా తదితర చెడు అలవాట్లకు బానిస య్యాడని తరచుగా తల్లి,తాత,కుటుంబ స్థులను బెదిరిస్తూ డబ్బులు తీసుకొని జల్సాలకు ఖర్చు చేసేవాడు. దీనిలో భాగంగానే గత ఐదు రోజుల క్రితం 20 వేలు డబ్బులుకావాలనితాతను అడిగాడు ,తనవద్ద డబ్బులు లేవనడంతో,మాటా, మాట పెరిగి డబ్బులు ఇవ్వకుంటే ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పంటించు కొని చనిపోతానని బెదిరిస్తూ క్షణికావేశంలో  నిజంగానే ఒంటిపై పెట్రోల్ పోసుకొని అగ్గిపుల్లతో నిప్పంటించు కుంటున్నానని బెదిరిస్తున్న క్రమంలో చేతులపై పడిన పెట్రోల్ అంటుకొని శరీరానికి పాకడంతో మంటకు తట్టుకోలేక బాత్ రూంలోకి వెళ్లి ఒంటిపై నీరు పోసుకోవడం అప్పటికే చేతులు, కాళ్ళు ఒంటిపై తీవ్ర కాలిన గాయాలు కావడంతో వెంటనే జగిత్యాల ఆసుపత్రికి తరలించి, అక్కడినుండి హైద రాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ  మంగళవారం రాత్రి మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంతో పేదల సొంతింటికల సాకారం

**మొదటి పేజీ తరువాయి...** చేసిందని గుర్తు చేశారు. బిఆర్ఎస్ పార్టీ పేదలకు ఒక్క ఇళ్లు కూడా అందించ లేదని, ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరిగిందని, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు నిరంతర ప్రక్రియ అని అన్నారు. నిరుపేదలకు కాంగ్రెస్ సర్కార్ అండగా ఉంటుందని తెలిపారు. సుల్తానాబాద్ పట్టణంలో శరవేగంగా అభివృద్ధి పను లు జరుగుతున్నాయని సుల్తానాబాద్ పట్టణం సుందరంగా మారుతుందని పేర్కొన్నారు. పట్టణ సుందరీకరణకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. గతంలో నిర్వీర్యమైన అభివృద్ధి పనులు కాంగ్రెస్ హయంలో ముందుకు సాగుతున్నాయని తెలిపారు. గత ప్రభుత్వం సుల్తానాబాద్ పట్టణాన్ని పట్టించుకున్న పాపాన పోలేదని ఆరోపించారు. సుల్తానాబాద్ పట్టణంలో పాత తాలూకాలో ఉన్న కార్యాలయాలు, టీబీ హాస్పిటల్ మరియు పలు కార్యాలయాలు ఇతర ప్రాంతాలకు బి.ఆర్.ఎస్ ప్రభుత్వ హయంలో తరలి వెళ్లిపోయాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.గత పాలకులు కొత్త కార్యాల యాలు సుల్తానాబాద్కు తీసుకురావడం మానేసి పట్టణంలో పాత తాలూకాలో ఉన్న కార్యాలయాలు ఇతర ప్రాంతాలకు తరలింపు ద్వారా సుల్తానాబాద్ పై అప్పటి బి.ఆర్.ఎస్ ప్రభుత్వానికి సవతి తల్లి ప్రేమ కనిపిస్తుందని తెలిపారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నూతన బస్సు డిపో, బైపాస్ రోడ్డు, సుల్తానాబాద్ లో సెంట్రల్ లైటింగ్లు, డబల్ లైన్ రోడ్లు మరియు అనేక అభివృద్ధి కార్యక్రమాలు కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో చేస్తున్నట్లు తెలిపారు. సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులలో అనేక రకా ల అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నా మని గుర్తు చేశారు.వాటిని ప్రజలం దరూ గమనిస్తున్నారని తెలిపారు. గతంలో ఎన్నడూలేని విధంగా సుల్తానా బాద్ పట్టణం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని గుర్తు చేశారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి మరింత అభివృద్ధి కార్యక్రమాలకు సహకరిం చాలని కోరారు.ఈ కార్యక్ర మంలో మున్సిపల్ కమీషనర్ రమేష్, మున్సిపల్ అధికారులు, జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మన్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్, డైరెక్టర్లు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పలు వార్డుల ప్రజలు పాల్గొన్నారు.

# సమాజంలో అంతరించిపోతున్న మానవత్వానికి జవజీవాలు పోయాలి

**-దైవభీతి, ఆధ్యాత్మిక చింతనతో మానసిక రుగ్మతలకు ఉపశమనం**

**-దారుల్ ఖైర్ ఆధ్వర్యంలో కుల మతాల కతీతంగా పేదలకు బ్లాంకెట్ల పంపిణీ**





**చురకలు,విలేఖరి,కరీంనగర్ జనవరి 14 :** సమాజంలో అంతరించిపోతున్న మానవత్వాన్ని మనిషిలో జనింపజేయడానికి ప్రతి ఒక్కరూ ఆత్మీయతతో కృషి చేయాలని మానవత్వాన్ని బ్రతికించాలని కులాలు, మతాలు మన సంస్కృతి కాదని మనమందరం మనుషుల మేనని చాటాలని దారుల్ ఖైర్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ అబ్దుల్ ఖుద్దూస్ పిలుపునిచ్చారు. బుధవారం నగరంలోని కలెక్టరేట్ ఎదుట ఒక ఫంక్షన్ హాల్ లో కులమతాలకతీతంగా దారుల్ ఖైర్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం 300మంది పేదలకు ఉచితంగా పెద్ద బ్లాంకెట్లను పంపిణీ చేశారు. మానవత్వమే అభిమతంగా భిన్నత్వంలో ఏకత్వం ఈ దేశ ఔన్నత్యమని భారతదేశ అనేక కుల మతాలకు నిలయమన్నారు. దైవ భీతి, ఆధ్యాత్మిక చింతనతో మనిషిలోని సకల సమానతలు దూరమైపోయి మానసిక రుగ్మతలకు స్వస్తి పలికి ప్రశాంతమైనటువంటి జీవితం కొనసాగించాలన్నారు. ప్రస్తుత తరుణంలో మనిషి స్వార్థ పూరితమైన, నా, నేను, నాకు అనేటువంటి జీవితం కొనసాగిస్తున్నాడని, భూలోకం మనిషికి శాశ్వతం కాదని పరలోకం శాశ్వతమన్నారు. భూలోకంలో చేసిన ప్రతి పనికి పరలోకంలో అల్లాహ్ కు జవాబు చెప్పాల్సి ఉంటుందని గ్రహించాలని అన్నారు. ఈ సందర్భంగా సర్వ మతాలకు సంబంధించిన ఆయా ధార్మిక పండితులను, మత గురువులను ఈ కార్యక్రమానికి పిలిచి ప్రత్యేక ఆకర్షణగా కొనసాగించారు. ఈ కార్యక్రమంలో ఫాస్టర్ క్రిస్టోఫర్, జైపాల్ సింగ్, సీనియర్ న్యాయవాది కొమరయ్య, హాఫీజ్ సయ్యద్ రిజ్వాన్, దారులు ఖైర్ సొసైటీ బాధ్యులు వసియుద్దీన్, నజీబ్, ఇలియాస్, షకీల్ అహ్మద్, అన్వర్, అహ్మద్ జైది, మునీబుద్ధిన్, అజీమ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.






# కోరుట్ల పట్టణంలో ఆరైవ్ అలైవ్ అవగాహన కార్యక్రమం

**చురకలు ప్రతినిధి కోరుట్ల,జనవరి 14 :** జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఆరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా డిఫెన్సివ్ డ్రైవింగ్ అంశంపై కోరుట్ల బస్టాండ్ వద్ద ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా రోడ్డుపై ప్రయాణిస్తున్న వాహనదారులు, ప్రయాణికులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడిపే వారికి, హెల్మెట్ ధరించి ప్రయాణిస్తున్న వాహనదారులను చూపిస్తూ వారిలాగే హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు.అలాగే హెల్మెట్ స్వచ్ఛందంగా ధరించి ప్రయాణిస్తున్న వారిని, సీటు బెల్ట్ ధరించి కారులో



ప్రయాణిస్తున్న వారిని స్థానిక ఎస్ఐ ఎం.చిరంజీవి సిబ్బంది రోజాపూలు అందజేసి అభినందించారు.ఈ సందర్భంగా ఎస్సై చిరంజీవి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ద్విచక్ర వాహనాలపై ప్రయాణించేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించే సమయంలో సీటు బెల్ట్ తప్పనిసరిగా ఉపయోగించాలని సూచించారు. వాహనాలను



అధిక వేగంతో కాకుండా నియంత్రిత వేగంతో నడపాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని హెచ్చరించారు .ప్రతి ప్రయాణం ప్రారంభించే ముందు తమ కుటుంబసభ్యులు,భార్యా పిల్లలను గుర్తు చేసుకుని,సురక్షితంగా ప్రయాణం కొనసాగించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమం ద్వారా రోడ్డు ప్రమాదాలు తగ్గించి,ప్రజల ప్రాణాలను కాపాడడమే లక్ష్యమని తెలిపారు.

### వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్

# జిల్లా గౌరవ అధ్యక్షులుగా డాక్టర్ రఘు



**చురకలు ప్రతినిధి కోరుట్ల, జనవరి 14 :** వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా గౌరవ అధ్యక్షులుగా మెట్‌పల్లి నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ చిట్నేని రఘు నియమితులయ్యారని జిల్లా ప్రధాన కార్యదర్శి ఉరుమండ్ల మహేష్ బుధవారం తెలిపారు.జిల్లాలో వెయిట్ లిఫ్టింగ్ క్రీడ అభివృద్ధికి, క్రీడాకారుల సంక్షేమానికి, యువ క్రీడాకారులను మరింత ప్రోత్సహించేందుకు డాక్టర్ రఘు కృషి చేస్తారని విశ్వాసం వ్యక్తం చేస్తూ ఈ నియామకం చేపట్టినట్లు పేర్కొన్నారు. జిల్లాలో వెయిట్ లిఫ్టింగ్ క్రీడను మరింత ప్రోత్సహించేందుకు డాక్టర్ రఘు చిట్నేని సలహాలు, సూచనలను పాటిస్తామని తెలిపారు.డాక్టర్ రఘు నియామకం పట్ల అసోసియేషన్ సభ్యులు, వెయిట్ లిఫ్టింగ్ క్రీడాకారులు హర్షం వ్యక్తం చేశారు. నూతనంగా జిల్లా గౌరవ అధ్యక్షులుగా నియమితులైన డాక్టర్ రఘు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యత అప్పగించిన అసోసియేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అసోసియేషన్ అభివృద్ధి, సభ్యుల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

# వాహనదారులు హెల్మెట్ తప్పకుండా ధరించాలి

### -వెల్గటూర్ ఎస్ఐ ఉదయ్ కుమార్

**చురకలు విలేకరి, వెల్లటూర్, జనవరి 14 :** ప్రతి వాహన దారుడు హెల్మెట్ ధరించాలని అలాగే కారు నడిపే ప్రతి వ్యక్తి సీటు బెల్ట్ ధరించాలని వెల్లటూర్ ఎస్ఐ పి.ఉదయ్ కుమార్, అన్నారు బుధవారం మండల కేంద్రంలోని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు వారసంతలో రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా తెలంగాణ పోలీస్ శాఖ చేపట్టిన “అరైవ్ అలైవ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై



పి. ఉదయ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి వాహన దారుడు హెల్మెట్ తో పాటు సీటెబెల్ట్ తప్పనిసరిగా ధరించడం, మద్యం సేవించి వాహనం నడపకూడదని, అధిక వేగం, ట్రిపుల్ రైడింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్, వాహనం నడుపుతూ మొబైల్ ఫోన్ వినియోగం చేయకూడదని వివరించారు. రోడ్డు నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించడంతో పాటు తమ కుటుంబ సభ్యుల తో పాటు ఇతర రోడ్డు వినియోగదారుల ప్రాణాలను కాపాడుకోవచ్చని, ప్రమాదాల నివారణ, అత్యవసర సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అందరూ విధిగా రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ, రోడ్డు భద్రతను సామూహిక బాధ్యతగా తీసుకుని “అరైవ్ అలైవ లక్ష్యాన్ని సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ల ఫోరమ్ మండల అధ్యక్షుడు గంఢ్ర ప్రతాప్ రావు, మాజీ సర్పంచ్ మెరుగు మురళీ గౌడ్, బి సి సెల్ మండల అధ్యక్షుడు బందెల ఉదయ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రటరీ గంఢ్ర శ్రీకాంత్ రావు, మాజీ ఉప సర్పంచ్ గుండాటి సందీప్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జూపాక ప్రవీణ్, కస్తూరి మల్లేష్, కస్తూరి తిరుమల్లేష్, ఎనగందుల నరేష్, ఎర్రోళ్ల సతీష్, ఆటో యూనియన్ సభ్యులు, వ్యాపారులు, కొనుగోలుదారులు, వాహనదారులు, గ్రామ ప్రజలు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి అడ్లూరిని కలిసిన గండ్ర ప్రతాప్ రావు

**చురకలు విలేకరి, వెల్లటూర్, జనవరి 14 :** నూతనంగా వెల్లటూర్ మండల ఉప సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులుగా ఎన్నికైన గంఢ్ర ప్రతాప్ రావు బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ధర్మపురి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ



సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఉప సర్పంచ్ల ఫోరమ్ మండల అధ్యక్షులు గంఢ్ర ప్రతాప్ రావు ను శాలువా తో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మెరుగు మురళీ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రటరీ గంఢ్ర శ్రీకాంత్ రావు, బి సి సెల్ మండల అధ్యక్షులు బందెల ఉదయ్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ గుండాటి సందీప్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జూపాక ప్రవీణ్, కస్తూరి తిరుముల్లేష్, గుమ్ముల లక్ష్మణ్, సూర స్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# నర్సింగ్ హాస్టల్ వార్డెన్‌ను ఉద్యోగంలో నుంచి తొలగించాలి




**చురకలు విలేకరి, జగిత్యాల,జనవరి 14 :** సంక్రాంతి పండుగకు విద్యార్థినిలను సొంత ఊళ్లకు వెళ్లనీయకుండా నిర్బంధించిన జగిత్యాల ప్రభుత్వ నర్సింగ్ హాస్టల్ వార్డెన్ను ఉద్యోగంలో నుంచి తొలగించాలని మాజీ కౌన్సిలర్, జిల్లా బిసి సంఘ మహిళ అధ్యక్షురాలు అరవ లక్ష్మి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంక్రాంతి పండుగకు విద్యార్థినిలను సొంత ఊళ్లకు పంపించకుండా వారి ఫోన్లను లాక్కోవడం అమానుషమని, హిందువుల పండుగల విషయంలో వ్యత్యాసాలు చూపించడం సరికాదన్నారు.

# ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తే చర్యలు తప్పవు



**చురకలు విలేకరి, వెల్లటూర్, జనవరి 14 :** వెల్లటూర్ మండల కేంద్రంలో ప్రతి బుధవారం నిర్వహించే వార సంతలో ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐఐ ఉదయ్ కుమార్ అన్నారు. వెల్గటూర్ మండల కేంద్రంలో బుధవారం ఉదయం రహదారులపై ట్రాఫిక్ అంతరాయం కలగకుండా తోపుడుబండ్ల నిర్వహకులతో ఆయన మాట్లాడారు. రోడ్డుపై వ్యాపారాలు పెట్టడంతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతుందని, రహదారులపై ఎవరైనా తోపుడు బండ్లు పెడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# ఆకట్టుకున్న సందేశాత్మక ముగ్గు

**చురకలు విలేకరి, జగిత్యాల,జనవరి 14 :** సంక్రాంతి పండుగను పురస్కరించుకుని జగిత్యాలలో జరిగిన ముగ్గుల పోటీలలో జగిత్యాల కు చెందిన యూట్యూబర్ దేశవేని మమత రైతు లేనిదే రాజ్యం లేదు...జవాన్ లేకపోతే దేశానికి రక్షణ లేదు అనే నినాదంతో పలు రకాల




అందమైన రంగులతో వేసిన ముగ్గు పలువురి ప్రశంసలను అందుకుంది. ముగ్గులో సందేశాన్ని చూపించడం తనకు చాలా ఆనందంగా ఉందని, వివిధ రకాలైన అందమైన ముగ్గులు వేయడం తన అభిరుచి అని మమత అన్నారు.

# పండగలు మన సంస్కృతికి ప్రతిబింబాలు



**చురకలు విలేకరి,రాయికల్, జనవరి 14 :** పండుగలు మన సంస్కృతికి ప్రతిబింబాలని అల్లిపూర్ సర్పంచ్ ఎంబారి గౌతమి వెంకటేష్ అన్నారు. బుధవారం రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. మహిళలు యువత చిన్నారులు రంగవల్లిలో పాల్గొని రంగురంగుల ముగ్గులను వేశారు. గెలుపొందిన మహిళలకు బహుమతులు పంపిణీ చేశారు. అనంతరం భోగి మంటలు ఏర్పాటు చేశారు.ఈ నాయకులు మహిళలు యువతులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భోగి వేడుకలు

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జనవరి 14 :** మకర సంక్రాంతి వేడుకలలో భాగంగా బుధవారం జగిత్యాల జిల్లాలో ప్రజలు భోగి వేడుకలను ఘనంగా జరుపుకుంటున్నారు. జగిత్యాల జిల్లాలోని జగిత్యాల పట్టణంతోపాటు కోరుట్ల, మెట్పల్లి, ధర్మపురి, రాయికల్ మున్సిపాలిటీలు, మండల కేంద్రాలు, దాదాపు అన్ని గ్రామాల్లో భోగి మంటలను వేసి సంప్రదాయంగా జరుపుకుంటున్నారు. ఇక అటు మహిళలు తెల్లవారుజాము నుండే తమ ఇండ్ల ముందు రంగురంగుల అందమైన, ఆకర్షణీయమైన, సృజనాత్మకతో ముగ్గులు వేస్తూ పిల్లలు, పెద్దలు సందడి చేస్తున్నారు.

## జగిత్యాలలో పాత్రికేయుల నిరసన




**చురకలు విలేకరి, జగిత్యాల, జనవరి 14 :** ఎన్టి ఇన్ పుట్ ఎడిటర్ దొంతు రమేష్, రిపోర్టర్లు చారి, సుధీర్లను అర్ధరాత్రి అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఖండిస్తూ బుధవారం తహసీల్ చౌరస్తా వద్ద జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎల్లాల రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పాత్రికేయులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పాత్రికేయులు మాట్లాడుతూ జర్నలిస్టులపై జరుగుతున్న దాడులపై, అక్రమ అరెస్టులు చేయడం ప్రజాస్వామ్యంపై దాడి చేయడంతో సమానమని, మీడియాను భయభ్రాంతులకు గురి చేయడం సరికాదని, అక్రమంగా అరెస్టు చేసిన ఎన్టి ఇన్పుట్ ఎడిటర్ దొంతు రమేష్, రిపోర్టర్లు చారి, సుధీర్ ను వెంటనే బేషరుతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రాతికేయులు తదితరులు పాల్గొన్నారు.న,సృజనాత్మకతో ముగ్గులు వేస్తూ పిల్లలు, పెద్దలు సందడి చేస్తున్నారు.

## ఉచిత వైద్యశిబిరం



**చురకలు విలేకరి, జగిత్యాల, జనవరి 14 :** జగిత్యాల పట్టణంలోని నర్సింగాపూర్ బైపాస్ రోడ్డులోని హెబ్రోన్ చర్చిలో బుధవారం సన్ రైజ్ హస్పిటల్ కరీంనగర్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భగా వైద్యులు గ్రామస్తులకు బిపి, షుగర్, ఈసిజి పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డా.హరి విక్రమ్, డా.రత్న, డా. వేణు, చర్చి పాస్టర్ అబ్రహం, మోహన్ రావు, సామేలు, సందీప్ రావు, అంజయ్య, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ మున్సిపాలిటీలో 30 వార్డులు 60 పోలింగ్ బూతులు



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ జనవరి 14 :** హుజురాబాద్ మున్సిపాలిటీలో ఎన్నికల ప్రక్రియ కొనసాగుతోంది. ఇప్పటికే ఓటరు లిస్టులను అధికారులు విడుదల చేసారు. తాజాగా బుధవారం మున్సిపల్ కమిషనర్ కె సమ్మయ్య పోలింగ్ కేంద్రాల వివరాలు విడుదల చేసారు. పట్టణంలో మొత్తం 30 వార్డులుండగా 60 పోలింగ్ బూతులను నిర్ణయించారు. ఈ సందర్బంగా అధికారులు నిర్వహించిన సమావేశానికి అన్ని పార్టీల ప్రతినిధులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ఆర్. భూపాల్ రెడ్డి, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ అభినవ్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ నర్సింగ్ కాలెజిలో విద్యార్థినుల నిర్బందం సరికాదు

**చురకలు విలేకరి,జగిత్యాల,జనవరి 14 :**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ నర్సింగ్ కాలేజీలో విద్యార్థినులను సంక్రాంతి పండుగ సందర్భంగా ఇళ్లకు వెళ్లనీయకుండా నిర్బందించడం సరికాదని భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏసిఎస్ రాజు అన్నారు.బుధవారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నర్సింగ్ కాలేజీ వార్డెన్ విద్యార్థినులను సంక్రాంతి పండుగ సందర్భంగా ఇళ్లకు వెళ్లనీయకుండా నిర్భందించచడం



ఏమిటని,లౌకిక రాజ్యంలో అన్ని మతాలు సమానమేనని,అన్ని మతాల పండుగలను సమానంగా గౌరవించాల్సిన అధికారులు ఇలా వ్యవహరించడం కక్షపూరిత ధోరణికి నిదర్శనమన్నారు. హిందూ పండుగల విషయంలో కొందరు అధికారుల వ్యవహరిస్తున్న తీరు విషం కక్కేలా ఉందని మండి పడ్డారు. విద్యార్థినిలను సొంత ఊళ్లకు సంపించకుండా వారి ఫోన్లను లాక్కుని తల్లిదండ్రులతో మాట్లాడే అవకాశం లేకుండా గదుల్లో నిర్బందించిన వార్డెన్పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు చిట్ల గంగాధర్, అక్కినపల్లి కాశీనాథం, సింగం గంగాధర్, బాసెట్టి ప్రభాకట్, నరేందుల శ్రీనివాస్,వెంకట్రెడ్డి, బాలన్న, భూమన్న, శ్రీనివాస్, సరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఫోన్లు వద్దు..పుస్తకాలు ముద్దు

### -కొండాపూర్‌లో రీడ్ విలేజ్ ఓపెన్ లైబ్రరీ ప్రారంభం

**చురకలు విలేకరి,ఎండపల్లి, జనవరి 14 :** ఫోన్లు వద్దు.. పుస్తకాలు ముద్దు అనే నినాదంతో రీడ్ విలేజ్ ఓపెన్ లైబ్రరీ కార్యక్రమాన్ని ఎండపల్లి మండలం కొండాపూర్ గ్రామంలో సర్పంచ్ తాటిపర్తి రాజవ్వ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రీడ్ విలేజ్ ఓపెన్ లైబ్రరీ ఆర్గనైజర్ ఎ. ప్రేంసాగర్ మాట్లాడుతూ పిల్లలు, యువతను పుస్తకాల వైపు దగ్గర చేసి చదవు అలవాటు పెంపొందించడమే ఈ




కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. గ్రామ ఉపసర్పంచ్ తనుగుల విజయ్ మాట్లాడుతూ నేటి రోజుల్లో పిల్లలు, యువత ఫోన్లు, టీవీలు, సోషల్ మీడియాకు అధికంగా అలవాటు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పుస్తక పఠనాన్ని ప్రతి ఒక్కరు తప్పనిసరిగా అలవాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చిన్నపిల్లల కథల పుస్తకాలు, యువతకు స్ఫూర్తినిచ్చే పుస్తకాలు, పోటీ పరీక్షలకు సంబంధించిన గ్రంథలు, వివిధ నవలలను ప్రదర్శించారు. చిన్న పిల్లలు కథల పుస్తకాలను చదివి కథల ద్వారా నీతిని వివరించగా, కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఎనగందుల రోజా రమేష్, గుమ్మడి రాజకుమార్, ఫీల్డ్ అసిస్టెంట్లు తనుగుల శ్రీనివాస్, సురేష్, జిసినో మహేష్, ఎమ్మార్పీఎస్ ఉమ్మడి వెల్లటూరు మండల అధ్యక్షులు చెన్న కుమారస్వామి, మన్నే జితేందర్, ఎలుక రమేష్, ఎల్కటూరి శ్రీధర్, హర్షవర్ధన్, మన్నే సురేష్. గ్రామస్తులు పాల్గొన్నారు.

# తప్పుల తడకగా ఓటర్ జాబితా

### -మాజీ డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి

**చురకలు విలేకరి, ధర్మపురి, జనవరి 14 :** ధర్మపురి మున్సిపాలిటీలో ఓటరు జాబితా తప్పుల తడకగా ఉందని మాజీ డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి ఆరోపించారు. గత మున్సిపల్ ఎన్నికల్లో నిర్ణయించిన హద్దుల ప్రకారం కాకుండా అధికారులు ఇష్టారాజ్యంగా ఓటర్ నమోదు చేశారన్నారు.కాంగ్రెస్ నాయకులు ఇష్టరాజ్యంగా తమకు అనుకూలంగా ఓటరు నమోదు ప్రక్రియ చేసుకున్నారని ఆయన ఆరోపించారు. బుధవారం విలేకరుల



సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాబోవు మున్సిపల్ ఎన్నికల్లో లబ్ధి పొందాలని ఓటర్ నమోదు ప్రక్రియ కాంగ్రెస్ నాయకుల సూచన తో మంత్రి ఆదేశాల మేరకు మున్సిపల్ అధికారులు నమోదు చేశారన్నారు. పలు వార్డులలో నివాసం ఉంటున్న వ్యక్తుల ఓట్లు ఇతర వార్డులలో నమోదు చేశారని అదేవిధంగా గత ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థుల ఓటు సైతం ఇతర వార్డులలో చేర్చారని పేర్కొన్నారు. గత సర్పంచ్ ఎన్నికల్లో ఏ విధంగా దొంగ ఓట్లతో గెలిచారో నేడు మున్సిపల్ ఎన్నికల్లో అదే విధంగా గెలిచేందుకు ప్రయత్నం చేస్తున్నారని, ఓటరు నమోదు జాబితా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి జరిగిందన్నారు. గత సర్పంచ్ ఎన్నికలలో ఓట్లు వేసిన. వారి ఓటు సైతం మున్సిపల్ నమోదయిందని వెంటనే వీటిని సవరించకుంటే కోర్టుకు వెళ్లి నోటీసులు అందజేస్తామన్నారు. ఈ సమావేశంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అయ్యోరి రాజేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ సంగి సత్తెమ్మ, నాయకులు ఒడ్నాల మల్లేశం, సంగి శేఖర్, చిలువేరి శ్యామ్, చిర్నేని నర్సయ్య, జెట్టి రాజన్న, స్తంభం కాడి మహేష్, బండారి రంజిత్, నక్క రాజేందర్, తరాల కార్తీక్, బాకీ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అప్రజాస్వామికంగా జర్నలిస్టులను అరెస్ట్ చేయడం తగదు

### -తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపకులు ఆరెల్లి మల్లేష్

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 14 :** నిబంధనలకు విరుద్ధంగా, అప్రజాస్వామికంగా



రిపోర్టలను అరెస్ట్ చేయడం తగదని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపకులు ఆరెల్లి మల్లేష్ పేర్కొన్నారు. సిట్ పోలీసులు ఎన్‌టీవీ ఇన్‌పుట్ ఎడిటర్ దొంతు రమేష్, రిపోర్టర్లు పరిపూర్ణ చారి, రమేష్‌లను అరెస్టు చేయడాన్ని ఖండించారు. తప్పుడు వార్తలు రాసినా, ప్రసారం చేసినా చట్టపరంగా చర్యలు తీసుకునే అవకాశం ప్రభుత్వానికి ఉంటుందని, కానీ ఇలా నిబంధనలకు విరుద్ధంగా అరెస్ట్ చేయడం సరికాదన్నారు. జర్నలిస్టులు దేశ ద్రోహులు కాదని, పోలీసులు ఈ విధంగా ప్రవర్తించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ఘనంగా గోదారంగనాథుల కళ్యాణం

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జనవరి 14 :** ఎల్లారెడ్డిపేట మండలంలోని నారాయణపూర్ గ్రామంలో గోదారంగనాథుల కళ్యాణం ఘనంగా జరిగింది. అర్చకులు వేణుగోపాల చారి, నవీన్ చారి, శివ శాస్త్రి లు ఉదయం స్వామి వారి వేడుకోలు నిర్వహించి అనంతరం శివాలయం సమీపంలోని కళ్యాణ మండపంలో కళ్యాణం నిర్వహించారు వేములవాడ రాజరాజేశ్వర స్వామి దత్తత దేవాలయమైన శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో జరిగే గోదా



రంగనాథుల కళ్యాణానికి వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం నుండి తలంబ్రాలు పట్టు వస్త్రాలు పంపించారు. గ్రామస్తులకు భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ యొక్క కార్యక్రమంలో సర్పంచ్ దొమ్మాటి నరసయ్య ఏఎంసీ చైర్మన్ సబీరా బేగం గౌస్ గారు దేవాలయ చైర్మన్ మోతే లక్ష్మారెడ్డి మాజీ ఉపసర్పంచ్ సిరిపురం మహేందర్. నారాయణరెడ్డి మధుసుధాన్ లద్దునూర్ హనుమాన్లు సూర నరసయ్య దొమ్మాటి రాజు తదితరులు పాల్గొన్నారు



# బిజెపి బీఆర్ఎస్ ఆటలు సాగవు

**-కరీంనగర్లో కాంగ్రెస్ ఇక తిరుగులేదు**

**-ఎన్నిక ఏదైనా కాంగ్రెస్ దే విజయం**

**-కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు**

**-కాంగ్రెస్‌లో పలువురు బిజెపి నాయకుల చేరిక**

**చురకలు ప్రతినిధి, కరీంనగర్, జనవరి 14 :** ఇకపై కరీంనగర్లో బిజెపి బీఆర్ఎస్ ఆటలు సాగవనీ, ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని, కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయ దంకా మోగిస్తుందని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. కరీంనగర్లో బుధవారం 39 వ డివిజన్ కు చెందిన బిజెపి



నాయకుడు తంగెళ్ల విష్ణువర్ధన్ ఆధ్వర్యంలో పలువురు బిజెపి నాయకులు రాజేందర్ రావ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి రాజేందర్ రావు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాజేందర్ రావు మాట్లాడుతూ కరీంనగర్లో కాంగ్రెస్ కు ఇక తిరుగు లేదని ఎన్నిక ఏదైనా కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి తీరుతుందని తెలిపారు. ప్రస్తుతం బిజెపి బీఆర్ఎస్ పార్టీని కరీంనగర్ ప్రజలు నమ్మే పరిస్థితి లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో ప్రజలంతా కాంగ్రెస్ వైపే చూస్తున్నారని తెలిపారు. బిజెపి నేతలు వి ప్రసాద్ ఎం ప్రవీణ్ గణేషు ఎస్ అనిల్ ఎస్ అశోక్ ఎస్ మార్కండేయులు సంపత్ క్రాంతి సిలగాని రవి వడ్నాల రాజమౌళి ఎస్ ప్రవీణ్ తోపాటు పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అనంతుల రమేష్ తో పాటు పలువురు ఉన్నారు.

**వెంకటేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు..**

కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జిగా నియమితులైన వెలిచాల రాజేందర్ రావు బుధవారం ఏకాదశి పురస్కరించుకొని కరీంనగర్ మార్కెట్ రోడ్ లో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు అర్చకులు రాజేంద్ర రావు పేరిట అర్చన పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేసి సత్కరించారు.



# వైభవంగా గోదామాత కల్యాణం

**-శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి ఆలయంలో ఎక్కహం**

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 14 :**

మంథని పట్టణంలోని శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయంలో బుధవారం ఏకాదశి రోజున శ్రీ గోదా మాత కళ్యాణం ఘనంగా నిర్వహించారు. బ్రహ్మశ్రీ దుద్దిల్ల మారుతి శర్మ గోదాదేవి కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా జరిపించారు. ఎంతో పవిత్రమైన ధనుర్మాసంలో భగవంతుని సన్నిధిలో భజన కార్యక్రమం నిర్వహించడం ఎంతో శ్రేయస్కారం.



అందులో భాగంగా స్థానిక శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయంలో నెల రోజుల పాటు భజన కార్యక్రమం నిర్వహించారు. చివరి రోజున ఎక్కాహం (స్థానిక అన్ని వాడలకు చెందిన భజనపరులు) భజన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనాదిగా శ్రీలక్ష్మీ నారాయణస్వామి దేవాలయంలో ధనుర్మాసాన్ని పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు కమిటీ నిర్వహన అచ్చులాపురం శ్రీనివాస్, తల్లం శ్రీనివాస్‌శర్మ, నల్లగొండ శ్రీనివాస్, ఆలయ అర్చకులు వరప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా చివరి రోజైన రోజున గోదాదేవి కల్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. మంగళ వారం ఆలయంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.



## " దిశ " తెలుగు దిన పత్రిక 2026 క్యాలెండర్‌ను ఆవిష్కరించిన సి ఐ,ఎస్ ఐ



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జనవరి 14 :** " దిశ " తెలుగు దిన పత్రిక 2026 క్యాలెండర్‌ను ఎల్లారెడ్డిపేట సిఐ శ్రీనివాస్ గౌడ్,ఎస్ ఐ రాహుల్ రెడ్డి లు బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఐ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ దిశ తెలుగు దినపత్రిక తాజా వార్తలు విశేషాలతో అనతి కాలంలోనే ప్రజల ఆదరాభిమానాలను చూరగొనినదని అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడే వార్తలను నిజాలను నిర్భయంగా నిగ్గ తేల్చి ప్రజల ఆధారాభిమానాలను పొందాలన్నారు, ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు బండారి బాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు ,నాయకులు అబ్జల్ ,జర్నలిస్టులు ఒగ్గు బాలరాజు యాదవ్ కట్టెల బాబు, రవి కాంత్ గౌడ్ , యమగొండ పద్మా రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## గంగపుత్ర క్యాలెండర్ ఆవిష్కరణ



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 14 :** మంథని మండలం దుబ్బపల్లి గ్రామంలో గంగపుత్రుల కులదైవం శ్రీ గంగాదేవి అమ్మవారి శ్రీ గంగాదేవి నిత్య ధిపారాధన కమిటీ 2026నూతన సంవత్సర క్యాలెండరు ఘనంగా ఆవిష్కరించడం జరిగింది. బుధవారం దుబ్బపల్లి గంగపుత్ర కుల పెద్దలు శ్రీ గంగాదేవి నిత్య దీపారాధన కమిటీ ప్రధాన సభ్యులు తోకల రమేష్ ఆధ్వర్యంలో పల్లికొండ రాజేందర్ ధర్మాజీ చంద్రయ్య మేడి నరసయ్య పల్లికొండ శంకరయ్య కాళ్ల లింగయ్యల చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా నాయకులు ధర్మాజీ లస్వమ్మ, తోకల పద్మ కునారపు పోసమ్మ పల్లికొండ సాగరిక ధర్మజీ మాధవి తోకల పోసమ్మ ధర్మాజీ పద్మ బోరే ఉమా తోకల స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## సంజన డ్రైవింగ్ స్కూల్ వారి ఫ్లెక్సీ ఆవిష్కరణ




**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జనవరి 14 :** జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో బాగంగా మద్యం సేవించి వాహనం నడుపరాదు అనే నినాదంతో వ్రాసి ఉన్న ఫ్లెక్సీని స్థానిక ఎల్లారెడ్డి పేట పోలీస్ స్టేషన్లో సీఐ శ్రీనివాస్ గౌడ్, ఎస్సై రాహుల్ రెడ్డి లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పించడం కోసం ఫ్లెక్సీలు ఏర్పాటు చేయనున్న సంజన మోటార్ డ్రైవింగ్ స్కూల్ యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో కట్టెల బాబు,స్థానిక నాయకులు, పలువురు జర్నలిస్ట్ లు పాల్గొన్నారు.

# నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలి : డైరెక్టర్ పి అండ్ పి



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 14 :** నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను భద్రతతో సాధించాలని డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్ శ్రీ కొప్పుల వెంకటేశ్వర్లు అన్నారు.వారు బుధవారం రామగిరి మండలం సెంటినరీ కాలనీ లోని సింగరేణి రామగుండం-3 ఏరియా, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా లో పర్యటించారు. వారికి జి.యం కార్యాలయం నందు రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ ఎస్. మధుసూదన్ , అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లు స్వాగతం పలికారు.అనంతరం రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ ఎస్. మధుసూదన్, తో పాటు ఇతర అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదక, రవాణా, ఆర్.జి కోల్ మైన్ మొదలగు అంశాలపై చర్చించారు. తదుపరి అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు, తో పాటు సంబధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి 3వ ప్యానల్ సాల్వేజింగ్ పనుల పురోగతి, 4వ ప్యానెల్ తయారీ పనుల పై చర్చించారు.ఈ సందర్భంగా డైరెక్టర్ గారు మాట్లాడుతూ నిర్దేశించిన ఓ.బి, బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించి భద్రతతో సాధించాలని,అందుకు కావలసిన చర్యలను,ప్రణాళికను రూపొందించు కోవాలని, యంత్రాలు ఎక్కువ సమయం ఉపయోగించినందుకు అందుబాటులో ఉండేలా చూడాలని, పని విధానాన్ని మెరుగుపరుచుకోవాలని, ఈ ఆర్థిక సంవత్సరం ముగియడానికి ఇంకా రెండు నెలల సమయం మాత్రమే ఉందని, సింగరేణి సంస్థ నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించేందుకు తగిన చర్యలు, ప్రణాళికలను రూపొందించుకోవాలని, అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ సాల్వేజింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసి భద్రతతో కూడిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. నూతనంగా రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ గా పదవి బాధ్యతలను స్వీకరించిన ఎస్.మధుసూదన్ ను సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమంలో ఎస్వోటుజియం యం.రామ్మోహన్, విభాగధిపతులు రాజా రెడ్డి, బి.టి.మురళి కృష్ణ, బి.వి.సత్య నారాయణ, ఐలయ్య, షబ్బీరుద్దీన్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ బైరం రమేష్‌కు ఘన సన్మానం

## -టిజిపిఏ రాష్ట్ర నాయకుల ఘన గౌరవం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 14 :** పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ మండలం తారుపల్లి గ్రామంలో ప్రజాసేవకు ప్రతీకగా నిలిచిన మాజీ సర్పంచ్ బైరం రమేష్ కు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంలో తనదైన ముద్ర వేసిన నాయకుడిగా గుర్తింపు పొందిన రమేష్‌ను తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ టిజిపిఏ రాష్ట్ర నాయకులు ఘనంగా గౌరవించారు.తారుపల్లిలోని ఆయన స్వగృహంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి టిజిపిఏ రాష్ట్ర నాయకులు, మంథని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల--కళాశాల బాలురు పేరెంట్స్ కమిటీ చైర్మన్ దార మధు ఆధ్వర్యంలో వహించారు. ఈ సందర్భంగా శాలువాతో ఘనంగా సన్మానించి, ప్రజాసేవకు ఆయన చేసిన విశేష కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఇద్దులాపూర్ మాల సంఘం అధ్యక్షులు పనికెల ప్రదీప్, మాల సంఘం మాజీ అధ్యక్షులు కూతురు రాజేందర్, సభ్యులు పనికెల అక్షయ్, గ్రీన్ సిటీ డైరెక్టర్ బైరం రాజు పాల్గొని మాజీ సర్పంచ్ బైరం రమేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# దేవాలయంకు సహకరించిన వారందరికీ ధన్యవాదాలు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 14 :** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లోని గౌతమి నగర్ ఆర్. ఎఫ్. సి. ఎల్.,శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం కు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరున కృతజ్ఞతలు అని ఆలయ అధ్యక్షులు ప్రభంజన్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.ఫర్టిలైజర్ సిటీ లోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం కు దీక్ష కాలం ప్రారంభమైనప్పటి నుండి దీక్ష కాలం పూర్తి వరకు (నవంబర్ నుండి జనవరి-14 ) మకరవిల్లాక్కు వరకు ప్రతి రోజు బిక్షకు (అన్నప్రసాదానికి )అల్పాహారనికి, పూజలకు, అభిషేకలకు, పడి పూజలకు,రథ ఉత్సవాలకు, మండల పూజకు, ఇతర పూజ సామాగ్రి లకు, వస్తు రూపేణా, ధన రూపేణా, సహకరించిన స్వాములకు, దాతలకు,వాటరు పెరుగు పూలు రైసు ఆలుగడ్డలు దాత సౌండ్ సిస్టం, టెంట్ హౌస్ వారికి అలాగే భక్తి శ్రద్దలతో సేవలను అందించిన ప్రతి ఒక్కరికి పేరు, పేరున కృతజ్ఞతలు ఆలయం కమిటీ సభ్యులు, అధ్యక్షులు బయ్యాపు. ప్రభంజన్ రెడ్డి లు తెలిపారు. వారికి శ్రీ అయ్యప్ప ఆశీర్వాదం, అనుగ్రహం కలగాలని స్వామి వారిని వేడుకున్నట్లు అయ్యగార్లు కర్నె. అశోక్ శర్మ, మురళీధర్ శర్మ, ఆలయం గురు స్వామి ఆడెపు. లక్ష్మి నారాయణ లు కోరారు.

# సంక్రాంతి పండుగా సందర్భంగా కబడ్డీ, వాలీబాల్ పోటీలు





**చురకలు ప్రతినిధి,ఎల్లారెడ్డిపేట జనవరి 14 :** ఎల్లారెడ్డిపేట మండలం దుమాల గ్రామ సర్పంచ్ సోమారపు శరవిందు పాలకవర్గం ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగా సందర్భంగా బుధవారం కబడ్డీ, వాలీబాల్ పోటీలను నిర్వహించారు.కబడ్డీలో పది టీములు వాలీబాల్ లో 12 టీంల క్రీడాకారులు పాల్గొన్నారు.వాలీబాల్ పోటీలలో విజయ్ టీం విన్నర్ గా లింగాల నవీన్ టీమ్ రన్నర్ గా గెల్పొందినట్లు సర్పంచ్ శరవిందు ప్రకటించారు.ఈ సందర్భంగా క్రీడాకారులను అభినందించారు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు,

## ఘనంగా గోదా రంగనాథుల కళ్యాణం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 14 :** కమాన్‌పూర్ మండల కేంద్రంలో బుధవారం గోదా రంగనాథ కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. కమాన్ పూర్ గ్రామంలో గల శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలోని కళ్యాణ మండపంలో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పలువురు ఈ కళ్యాణానికి పట్టు వస్త్రాలను సమర్పించారు. సముద్రాల శ్రీనివాసాచారి సముద్రాల వరుణ్ చారి రాచకొండ రామానుజ ల వేద పండితుల మంత్రోత్సవాల మధ్య కలగుంట్ల వరప్రసాద్ ఆధ్వర్యంలో ఈ కల్యాణోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ధనుర్మాసమును పురస్కరించుకొని స్వామివారి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున భక్తులు హాజరై కళ్యాణాన్ని తిలకించారు.

## ఆర్ జి 3,జిఎంకు ఘన సన్మానం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 14 :** సింగరేణి ఆర్జీ 3 జిఎం సుంకరి మధుసూదన్ కు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం పక్షాన ఘన సన్మానం జరిగింది, ఇటీవలే ఆర్జీ 3 జనరల్ మేనేజర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన మధుసూదన్, ను బుధవారం ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు,పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలిపి, శాలువులతో ఘనంగా సన్మానించి స్వీట్స్ తినిపించారు, మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు, జనరల్ మేనేజర్ సన్మానించిన వారిలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ కొంకటి లక్ష్మణ్, ఆలయ ఫౌండేషన్ సీఈవో మిట్టపల్లి రాజేంద్రకుమార్, సీనియర్ జర్నలిస్టు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, బొంకూరి మధు, రాష్ట్ర ఉపాధ్యక్షులు మైసా రాజేష్, సిఐటియు నాయకులు నరహరిరావు , కొంకటి సిద్ధార్థ,తదితరులు ఉన్నారు.

## రోగులకు బ్రెడ్, పండ్ల పంపిణీ



**చురకలు ప్రతినిధి, హుజురాబాద్ జనవరి 14 :** హుజురాబాద్ ప్రభుత్వ ప్రాంతీయ హాస్పిటల్ లో గర్భిణీ స్త్రీలకు, జనరల్ వార్డులో చికిత్స పొందుతున్న రోగులకు బుధవారం మండల ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు వన్నాల శివాజీ ఆధ్వర్యంలో బ్రెడ్, పండ్లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, డాక్టర్ రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో నిరుపేద రోగులకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న వన్నాల శివాజీని అభినందించారు. హుజురాబాద్ బీసీ జేఏసీ అధ్యక్షులు సందెల వెంకన్న,రంగాపూర్ ఉప సర్పంచ్ బండి నరేష్,తాళ్లపల్లి శ్రీనివాస్, వడ్లకొండ కిరణ్, గండికోట సంపత్, శేఖర్, ఎండి బాబర్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## 'గృహజ్యోతి' పథకం గ్రీటింగ్ కార్డుల పంపిణీ



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జనవరి 14 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ప్రభుత్వం అమలు చేస్తున్న 'గృహజ్యోతి' పథకం గ్రీటింగ్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ వరుస కృష్ణహరి అసిస్టెంట్ ఇంజనీర్ పృథ్వీధర్ గౌడ్ పాల్గొని లబ్ధిదారులకు కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గృహజ్యోతి పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించడం జరుగుతుందని, ఈ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పారదర్శకంగా లబ్ధిదారులందరికీ ఈ కార్డులు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

**లబ్ధిదారుని వివరాలు :**

నేటి కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన లబ్ధిదారుడు శ్రీ ఏనుగుల దేవయ్య గారికి గృహజ్యోతి గ్రీటింగ్ కార్డును అందజేశారు. లబ్ధిదారుని పేరు: ఏనుగుల దేవయ్య, సర్వీస్ నంబర్ (రాజ చీశీ): 60601 04997. ఈ కార్యక్రమంలో సెస్ లైన్ ఇన్స్పెక్టర్ రమేష్ లైన్మెన్ లక్ష్యం రాజ్యం విద్యుత్‌శాఖ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## చింతగుట్ట గ్రామాభివృద్ధికి కృషి

**-సర్పంచ్ కర్క శేఖర్ రెడ్డి**

**(కోరెం సుధాకర్ రెడ్డి, చురకలు ప్రతినిధి, హుజురాబాద్)**



శంకరపట్నం మండలం చింతగుట్ట గ్రామాభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఇటీవల సర్పంచ్ గా ఎన్నికైన కర్క శేఖర్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆయనవి విలేకరులతో మాట్లాడుతూ.. గ్రామ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు తనను గెలిపించడం, సర్పంచ్ గా అవకాశం ఇవ్వడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. వచ్చే ఐదేళ్ళలో ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ వారి తలలో నాలుకలా పనిచేస్తానని అయన హామీ ఇచ్చారు. గ్రామంలో మౌలిక సదుపాయాల అభివృద్ధిపై మొదట దృష్టి పెడతామని, డ్రైనేజీలు, సిసి రోడ్లు, వీధి దీపాలు, పారిశుధ్యం, తాగునీటి సరఫరా కు ప్రాధాన్యం ఇస్తామన్నారు. పంచాయతీకి వచ్చే పన్నులు, ఆర్థిక సంఘం నిధులతో పాటు ఎమ్మెల్యే, ఎంపీ సహకారంతో వచ్చే నిధుల నుండి కూడా అభివృద్ధి పనులు నిర్వహిస్తామని తెలిపారు. ప్రజలు తనకు సహకరించాలని, ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని కోరారు.

## నోటీసు లేకుండ జర్నలిస్టుల అరెస్టుకు ఖండన

**-టీడబ్ల్యూజేఎఫ్ వరంగల్ జిల్లా కమిటీ**

**చురకలు ప్రతినిధి,వరంగల్ జనవరి 14 :** ఎలాంటి నోటీసు, సెర్చ్ వారంట్, దర్యాప్తు గానీ లేకుండానే జర్నలిస్టుల ఇండ్ల ల్లోకి వెళ్ళి ముగ్గురు జర్నలిస్టులను అరెస్ట్ చేయడాన్ని టీడబ్ల్యూజేఎఫ్ వరంగల్ జిల్లా కమిటీ ఖండించారు. ఈ మేరకు టీడబ్ల్యూజేఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షులు పొడేటి అశోక్, కార్యదర్శి చిలువేరు శ్రీకాంత్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మచ్చిక వెంకటేశ్వర్లు, ఈర్ల సురేందర్, జాతీయ కౌన్సిల్ సభ్యుడు ఆనంతుల రమేష్, జిల్లా కోశాధికారి గాయపు రాజు రెడ్డి లు బుధవారం ఓ ప్రకటనను విడుదల చేశారు. అర్ధరాత్రి జర్నలిస్టుల కుటుంబ సభ్యులు భయాందోళనకు గురయ్యేలా పోలీసులు వ్యవహరించిన తీరు గర్హనీయమని పేర్కొన్నారు. వర్కింగ్ జర్నలిస్టులను వెంటనే విడుదల చేయాలని, నిష్పక్షపాతంగా దర్యాప్తు జరపాలని పోలీసులను డిమాండ్ చేశారు. వార్తల ప్రసారంలో అభ్యంతరం ఉంటే ప్రెస్ కౌన్సిల్ కు ఫిర్యాదు చేసే అవకాశం ఉన్నా పట్టించుకోకుండా ఇష్టానుసారం వ్యవహరించడం భావ్యం కాదన్నారు. వార్తల ప్రచురణ, ప్రసారాలకు మీడియా యాజమాన్యాలే బాధ్యత వహించాలని పేర్కొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జనవరి 14 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రం అంబేద్కర్ చౌక్ వద్ద ప్రజలకు బుధవారం స్థానిక పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో అరైవ్, అలైవ్ క్యాంపెన్ లో భాగంగా డిఫెన్సివ్ డ్రైవింగ్ పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సైమాట్లాడుతూ ఆటో డ్రైవర్లు,ద్విచక్ర,వాహన చోదకులు ,ప్రజలు,రోడ్డుభద్రత నియమ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని, ముఖ్యంగా హెల్మెట్ ధరించాలని,




మద్యం సేవించి వాహనాలు నడుపరాదని, సీట్ బెల్ట్ పెట్టుకోవాలని, సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడుపడ రాదని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా తెలంగాణ పోలీస్ శాఖ చేపట్టిన "అరైవ్అలైవ్ క్యాంపెన్ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాలతో నిర్వహిస్తు న్నట్లు ఎస్సై ఉదయ్ కుమార్ తెలిపారు. డిఫెన్సివ్ డ్రైవింగ్ ద్వారా రోడ్డు ప్రమాదాలనుఎలా నివారించ వచ్చునో వివరించారు. వాహన వేగపరిమితి పాటించి ప్రతి ఒక్కరు రోడ్డు ప్రమాదాల బారిన పడకుండ సురక్షిత ప్రయాణం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, పోలీస్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# పేదింటి పెద్దమనసు..!

**- ఇంటిపెద్ద అకాల మరణంలోనూ.. ఇద్దరు అంధులకు వెలుగులు**

**- బసంత్ నగర్ వాసి అకాల మరణం**

**- నేత్రదానం చేసిన కుటుంబం**

**- అభినందించిన సదాశయ ఫౌండేషన్, లయన్స్ క్లబ్ ప్రతినిధులు**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 14 :** పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం బసంత్‌నగర్‌కు చెందిన నిరుపేద కుటుంబం,తీరని విషాదం లోనూ మానవత్వాన్ని చాటుకుంది. కుటుంబ పెద్దను కోల్పోయిన దుఃఖాన్ని దిగమింగుకుని, ఇద్దరు అంధుల జీవితాల్లో వెలుగులు నింపింది. హైదరాబాద్‌లోని గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ దేవరకొండ ప్రకాష్ (57) బుధవారం మృతి చెందారు. కష్టపడి పనిచేస్తూ కుటుంబాన్ని పోషించిన ప్రకాష్ అకాల మరణం వారి కుటుంబాన్ని తీవ్రంగా కలిచివేసింది. గోదావరిఖనిలోని మేదరిబస్తీ టర్నింగ్ లో చాలా కాలం చెప్పులు కుట్టిన ప్రకాష్, గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. కొంతకాలం గా హైదరాబాద్‌లో కుటుంబంతో ఉంటూ, అద్దె ఇంట్లో నివసిస్తూ జీవనం సాగించారు. కాగా, భర్త అకాల మరణంతో భార్య రమ, తండ్రి మరణంతో దిగ్భ్రాంతికి గురైన కొడుకు ఉదయ్ ప్రకాష్, కూతుళ్లు-అల్లుళ్లు మౌనిక-నరేష్, మానస-ప్రభుదాస్ తీవ్ర విషాదంలో మునిగిపోయారు. అయినా,మృతుని ద్వారా సమాజానికి ఉపయోగం కలిగేలా ఒక గొప్ప నిర్ణయం తీసుకున్నారు. మృతుని నేత్రాలను దానం చేస్తే ఇద్దరు అంధులకు చూపు వస్తుందని ప్రకాష్ స్నేహితుడు, మాజీ పోలీస్ కానిస్టేబుల్, సదాశయ ఫౌండేషన్ జిల్లా సలహాదారులు దేవీ లక్ష్మీనర్సయ్య కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించారు. దీనికి స్పందించిన కుటుంబ సభ్యులు, ఇంటి పెద్దదిక్కును కోల్పోయిన దుఃఖం లోనూ మానవతా దృక్పథంతో నేత్రదానానికి అంగీకరిం చారు. దీంతో హైదరాబాద్‌లోని వాసన్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ల సహకారంతో ప్రకాష్ నేత్రాలను విజయవంతంగా దానం చేశారు. ఈ దాతృత్వంతో ఇద్దరు అంధుల జీవితాల్లో కొత్త వెలుగు నిండనుంది. పార్థీవ దేహాన్ని బుధవారం సాయంత్రం హైదరాబాద్ నుంచి బసంత్ నగర్ కు తరలించారు. ఈ స్ఫూర్తిదాయక నిర్ణయానికి సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రవణ్ కుమార్, కార్యదర్శి లింగమూర్తి, ప్రతినిధులు సానా రామకృష్ణా రెడ్డి, నూక రమేష్, మారెల్లి రాజిరెడ్డి, లగిశెట్టి చంద్రమౌళి, భీష్మాచారి, కే.ఎస్. వాసు, వెల్దీ అనంతరాములు కవిత, ఫౌండేషన్ పాలకుర్తి మండల అధ్యక్షుడు భీమనపల్లి పృథ్వీరాజ్,చింతకింద కనకయ్యతోపాటు రామగుండం లయన్స్ క్లబ్ ప్రతినిధులు ఎల్లప్ప, సారయ్య, రాజేంద్ర కుమార్, ముద్దసాని ప్రమోద్ కుమార్ రెడ్డి, పి. మల్లికార్జున్, మాజీ కానిస్టేబుల్ దేవీ లక్ష్మీనర్సయ్య కుటుంబాన్ని ప్రశంసించారు. ప్రకాష్ అకాల మరణం పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# సింగరేణి కళాకారులకు ఆత్మీయ వీడ్కోలు

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జనవరి 14 :** కోల్ ఇండియా సాంస్కృతిక పోటీల్లో పాల్గొనడానికి ప్రయాణమవుతున్న ఆర్జి-1, 2 సింగరేణి కళాకారులను ఏఐటీయూసీ సెంట్రల్ సెక్రటరీ కవ్వంపల్లి స్వామి, ఏరియా సూపర్‌వైజర్ హనుమాన్ దాస్ రమేష్, సీనియర్ కళాకారుడు కాసిపాక రాజమౌళి ఆత్మీయంగా అభినందించి వీడ్కోలు పలికారు. బుధవారం గోదావరిఖని సిఈఆర్ క్లబ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఇటీవల మందమర్రిలో జరిగిన కంపెనీ స్థాయి సాంస్కృతిక పోటీల్లో ప్రథమ బహుమతులు సాధించి, కోల్ ఇండియా పోటీలకు ఎంపికైన కళాకారులను ఘనంగా సన్మానించారు. లైట్ సాంగ్ విభాగంలో దార సుశీల, మౌతార్గన్ విభాగంలో ఆదిల్ మొహమ్మద్, కవాలి టీమ్ విభాగంలో సాన జలపతి, పులియాల సతీష్ కుమార్, పొన్నాల శంకర్, నోవా శ్యామ్, కనకం రమణయ్య, రాకేష్, రాజారామ్, ప్రేమ్ కుమార్ ఈ నెల 15 నుంచి డబ్ల్యూసీఎల్ నాగపూర్‌లో నిర్వహించనున్న కోల్ ఇండియా సాంస్కృతిక పోటీల్లో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గతంలో కోల్ ఇండియా సాంస్కృతిక పోటీల్లో సింగరేణి కళాకారులు ఎన్నో బహుమతులు సాధించి సంస్థకు మంచి పేరు తీసుకువచ్చారని, కళాకారులను మరింతగా ప్రోత్సహిస్తే భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధిస్తారని పేర్కొన్నారు. అలాగే ఇటీవల మంచిర్యాలలో నిర్వహించిన లఘుచిత్ర పోటీల్లో జ్యూరీ బహుమతి సాధించిన 'అల వృద్ధాశ్రమములో' లఘుచిత్ర నిర్మాత పులియాల సతీష్ కుమార్ కు, దర్శకుడు చంద్రపాల్ అతిథుల చేతుల మీదుగా అవార్డు మెమొంటోను అందజేశారు. అనంతరం కళాకారులు సీనియర్ కళాకారులు కవ్వంపల్లి స్వామి, కాసిపాక రాజమౌళిని శాలువాలతో ఆత్మీయంగా సత్కరించారు.



# మాజీ ఎంపీ కెప్టెన్ నివాసంలో సంక్రాతి "బొమ్మల కొలువు"

**-కృష్ణుని భాగవత కథలతో.. ఏర్పాటు చేసిన బొమ్మల కొలువు**



**చురకలు ప్రతినిధి, హుజురాబాద్, జనవరి 14 :** హనుమకొండ హంటర్ రోడ్డులోని మాజీ రాజ్యసభ సభ సభ్యులు కెప్టెన్ వి. లక్ష్మీకాంతరావు, మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ నివాసంలో సంక్రాంతిని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన బొమ్మల కొలువు అందరిని ఆకట్టుకుంటోంది. కెప్టెన్ నివాసంలో ప్రతి ఏడాది బొమ్మల కొలువు ఏర్పాటు చేయడం ఆనవాయితీగా వస్తోంది. ప్రతి ఏటా పురాణాలు, ఇతీహాసాల్లోని కథలను వివరిస్తూ బొమ్మల కొలువు ఏర్పాటు చేస్తున్నారు. కెప్టెన్ సతీమణి వొడితల సరోజినీదేవి, సతీష్ కుమార్ సతీమణి డా. షమిత, కుమార్తె డా. పూజిత, కోడలు డా. శంసిత ప్రత్యేక శ్రద్ధతో బొమ్మల కొలువు ఏర్పాటు చేస్తున్నారు. చాలా ఏళ్లుగా వివిధ ప్రాంతాల నుండి సేకరించిన బొమ్మలతో బొమ్మల కొలువు ఏర్పాటు చేస్తున్నారు. గతంలో అష్టాదశ శక్తి పీఠాలు, ద్వాదశ జ్యోతిర్లింగాలు, మాహా భారతం, రామాయణ కథలతో బొమ్మల కొలువులు ఏర్పాటు చేయగా... ఈ సంక్రాంతికి భాగవతంలో కృష్ణుడి లీలలను, కథలను బొమ్మల కొలువుగా ఏర్పాటు చేసారు. ఇందులో భాగంగా కృష్ణుడి జననం,రాక్షస సంహారాలు, కాళీయ మర్దనం,గోవర్ధనగిరి పర్వతాన్ని కృష్ణుడు ఎత్తడం,గజేంద్ర మోక్షం, క్షీర సాగర మథనం,రుక్మిణి శ్రీకృష్ణుని కళ్యాణం,సత్యభామా పరిణయం, శ్రీకృష్ణ తులాభారం,మణిద్వీపం వంటి ఘట్టాలను బొమ్మలతో వివరించిన తీరు అందరిని కట్టిపడేస్తోంది.పిల్లలు, పెద్దలు,యువతులు,మహిళలు బొమ్మల కొలువు సందర్శించి మంత్రముగ్ధులు కావడమే కాకుండా కొలువును రంగుల బొమ్మలతో ఆకట్టుకునే విధంగా తీర్చిదిద్దిన కుటుంబ సభ్యులను అభినందిస్తున్నారు.

**బొమ్మల కొలువు గొప్ప సంస్కృతి - భవిష్యత్తు తరాలకు అందించాలి**

సంక్రాంతి సందర్భంగా బొమ్మల కొలువు ఏర్పాటు చేయడం గొప్ప సంస్కృతి అని, దీన్ని భవిష్యత్తు తరాలకు అందించాల్సిన బాధ్యత ఉందని మాజీ ఎంపీ కెప్టెన్ సతీమణి వొడితల సరోజినీదేవి, సతీష్ కుమార్ సతీమణి కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ డా. షమిత అన్నారు. తాము ఎన్నో ఏళ్లుగా బొమ్మలను సేకరిస్తున్నామని, ప్రతి ఏడాది సంక్రాంతి సందర్భంగా వారం రోజుల పాటు బొమ్మల కొలువును నిర్వహిస్తున్నామని తెలిపారు. బొమ్మల కొలువులో కేవలం బొమ్మలే కాకుండా.. పురాణ కథలు తెలిపే విధంగా ఆయా ఘట్టాలను రూపొందించామని తద్వారా పురాణ కథలు పిల్లలను ఆకట్టుకోవడమే కాకుండా సులభంగా వారికి అర్థం అవుతాయన్నారు.

# జాతీయ స్థాయి కరాటే పోటీల్లో బహుమతులు సాధించిన విద్యార్థులు

**-విద్యార్థులను అభినందనల వెల్లువ**



**చురకలు ప్రతినిధి,హుజురాబాద్, జనవరి 14 :** హనుమకొండ నగరంలోని గిరిజన భవన్ ఫంక్షన్ హాల్ లో ఆదివారం జాతీయ స్థాయి కరాటే పోటీలు జరగ్గా హుజురాబాద్ గ్లోబల్ షోటోకాన్ కరాటే అకాడమీలో శిక్షణ పొందిన 14 మంది విద్యార్థులు బహుమతులు సాధించారు.వీరిని బుధవారం ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ అభినందించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కరాటే బాలికలకు ఆత్మరక్షణకు ఉపయోగపడుతుందని అన్నారు. హుజురాబాద్ నుండి జాతీయ స్థాయి కరాటేలో ఎంతో మంది విద్యార్థులు రాణించడం హర్షణీయమని అన్నారు. యువత, విద్యార్థులు డ్రగ్స్ దులవాట్లకు దూరంగా ఉండాలని, కరాటే ఆరోగ్యానికి,మానసిక వికాసానికి దోహదం చేస్తుందని, క్రమశిక్షణ అలవడుతుందని, చదువు పాటు మంచి దారి చూపెడుతుందన్నారు. కరాటే మాస్టర్ ఎస్కే జలీల్ ఆధ్వర్యంలో కరాటే శిక్షణ పొందుతూ జాతీయస్థాయిలో కరాటే బహుమతులు సాధించిన విద్యార్థులు మెడల్ సర్టిఫికెట్ తోపాటు విద్యార్థులను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు వేల్పుల రత్నం, సదానందం ,పెన్షనర్ రిటైర్ ఎంప్లాయీస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్, మాజీ ఎంపీపీ వెంకట్ రాజం, అంబేద్కర్ మాజీ చైర్మన్ మొహమ్మద్ ఖలీద్ హుస్సేన్, రిటైర్ పిటి సారయ్య, మండల యాదగిరి, ఉప్పు శ్రీనివాస్ పటేల్. కొలిపాక సమ్మయ్య,కాంగ్రెస్ మహిళ నాయకురాలు గోస్కుల మధు, నాగమణి, లక్ష్మణమూర్తి, కాంగ్రెస్ మైనార్టీ నాయకులు ఎండి సలీం, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీవారి చక్రస్నానం

**-చక్రస్నాన వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు పాల్గొన్నారు**



**చురకలు ప్రతినిధి కోరుట్ల జనవరి 14 :** కోరుట్ల పట్టణంలోని అతి పురాతనమైన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాల చివరి రోజున బుధవారం ఘనంగా శ్రీవారి చక్రస్నానం కార్యక్రమం నిర్వహించారు మల్లాపూర్ మండలం కొత్త దామరాజ్‌పల్లి గ్రామ సమీపంలోని గోదావరి నది తీరంలో ఈ చక్రస్నాన వేడుకలు భక్తిశ్రద్ధలతో జరిగాయి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొని అనంతరం చక్రస్నాన వేడుకల్లో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న గోదావరి పుష్కరాలకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కోరుట్ల నియోజకవర్గానికి అధిక నిధులు కేటాయించేలా కృషి చేస్తామని తెలిపారు స్వామివారి కృపా కటాక్షాలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు ఆలయ ప్రధాన అర్చకులు బీర్నంది నర్సింహాచారి మాట్లాడుతూ కోరుట్ల పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో అనాదిగా ధనుర్మాస ఉత్సవాలు నిర్వహిస్తూ వస్తున్నామని తెలిపారు ఈ ఉత్సవాల్లో భాగంగా శ్రీ గోదారంగ నాథుల కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించటం ఆనవాయితీగా కొనసాగుతుందని చెప్పారు ధనుర్మాస ఉత్సవాల చివరి రోజున గోదావరి నదిలో శ్రీవారి సుదర్శన చక్రానికి చక్రస్నానం నిర్వహించడం మానవాహితీ సంప్రదాయమని ఈ సంవత్సరం కూడా అదే విధంగా ఉత్సవాలను ఘనంగా నిర్వహించామని తెలిపారు ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర దేవస్థానం చైర్మన్ ఎతిరాజం నర్సయ్య ధర్మకర్తలు నేతి శ్రీనివాస్ కటుకం దివాకర్ కోట గంగాధర్ గోడికే రాములు చిలువేరి విజయకుమార్ చిట్యాల పద్మ ఆలయ ఈవో ఎం. విక్రమ్ జూనియర్ అసిస్టెంట్ పేడిపల్లి నర్సయ్య కోరుట్ల పట్టణం కొత్త దామరాజ్‌పల్లి గ్రామాల ప్రజలు భక్తులు మహిళలు ఆండాళ్ గోష్టి బృందం సభ్యులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# భోగభాగ్యాలకు ప్రతీక భోగి పండుగ



**-భోగి పండుగ విశిష్టత**

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 14 :** తెలుగు లోగిళ్లలో సంక్రాంతి శోభ వచ్చేసింది.మూడు రోజుల పండుగలో మొదటి రోజైన భోగి పండుగను దక్షిణ భారతదేశంలో ఎంతో ఘనంగా జరుపుకుంటారు. పాత సామాన్లు మంటల్లో వేయడం నుంచి, చిన్నపిల్లలపై భోగి పళ్లు పోయడం వరకు ప్రతి ఆచారంలోనూ ఒక లోతైన అర్థం దాగి ఉంది. భోగి అనే పేరు ఎలా వచ్చింది? సంస్కృతంలోని 'భుగ్ణ అనే పదం నుంచి భోగి వచ్చింది. భోగం అంటే 'సుఖం' అని అర్థం. సూర్యుడు దక్షిణాయనం నుంచి ఉత్తరాయణంలోకి ప్రవేశించే ముందు రోజును సుఖ సంతోషాలకు ఆరంభంగా భావిస్తూ దీనిని 'భోగి'గా పిలుస్తారు. గోదాదేవి శ్రీరంగనాథుడిలో లీనమై పరమానందాన్ని పొందిన పవిత్ర రోజే ఈ భోగి అని విశ్వాసం. దక్షిణాయనంలో సూర్యుడు రోజు రోజుకి భూమికి దక్షిణం వైపుగా కొద్ది కొద్దిగా దూరమవుతూ దక్షిణ అర్ధగోళంలో భూమికి దూరం అవడం వలన భూమిపై బాగా చలి పెరుగుతుంది. ఈ చలి వాతావరణాన్ని తట్టుకునేందుకు ప్రజలు సెగ కోసం భగ భగ మండే చలి మంటలు వేసుకునేవారు, ఉత్తరాయణం ముందు రోజుకి చలి విపరీతంగా పెరగడం ఈ చలిని తట్టుకునేందుకు భగ భగ మండే మంటలు, దక్షిణాయనంలో ప్రజలు తాము పడిన కష్టాలను, బాధలను అగ్ని దేవుడికి ఆహుతి చేస్తూ రాబోయే ఉత్తరాయణంలో సుఖసంతోషాలను ఇమ్మని కోరుతూ వేసే మంటలు భోగి మంటలు. మన అందరికి తెలిసింది. పూర్వం ఈ రోజున శ్రీ రంగనధాస్వామి లో గోదాదేవి లీనమై భోగాన్ని పొందిందని దీని సంకేతంగా భోగి పండగ ఆచరణలోకి వచ్చిందనేది మన పురాణ గాద.. శ్రీ మహా విష్ణువు వామన అవతారం లో బలి చక్రవర్తిని పాతాళం లోకి తొక్కిన పురాణ గాద. అయితే తరువాత బలి చక్రవర్తికి పాతాళ రాజుగా ఉండమని, ప్రతి సంక్రాంతికి ముందు రోజున పాతాళం నుండి భూలోకానికి వచ్చి ప్రజల్ని ఆశీర్వదిస్తారు. బలిచక్రవర్తి రాకను ఆహ్వానించడానికి భోగి మంటలు వేస్తారు. కృష్ణుడు ఇంద్రుడికి ఒక పాఠం నేర్పుతు గోవర్ధన పర్వతం ఎత్తిన పవిత్రమైన రొజు ఇదే. శాపవశంగా పరమేశ్వరుని వాహనమయిన బసవన్నని భూమికి పంపించి రైతుల పాలిట దైవాన్ని భూమికి దిగి వచ్చిన రొజు కూడా ఇదే. భోగి రోజున భోగి పళ్ళు పేరుతో రేగి పళ్ళను పిల్లల రేగి చెట్లు, రాగి పండ్లు శ్రీమపిల్లలకి భోగి పండ్లు పోసి అసిర్వాదిస్తారు.మన ప్రతి సంప్రదాయం వెనుక అనేక అర్థాలు, అంతర్థాలు, రహస్యాలు ఉంటాయి. అవి తెలియకపోయినంత మాత్రం చేత ఆచార, సాంప్రదాయాలను ముఢనమ్మకలు అనుకోవడం మూర్ఖత్వం. వాటి విలువలను తెలుసుకొని చేసుకుంటే అవి మనకి మార్గదర్శకులు అవుతాయి.

## గ్రామ పంచాయతీలకు

# నిధుల విడుదలపై ప్రణవ్ హర్షం

**చురకలు ప్రతినిధి,హుజురాబాద్ జనవరి 14 :** సంక్రాంతి కానుకగా రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయించడం హర్షణీయమని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ అన్నారు. బుధవారం అయన విలేకరులతో మాట్లాడుతూ..
గ్రామపంచాయతీలలో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించడానికి ఈ నిధులు ఎంతగానో ఉపయోగ పడతాయని అన్నారు. ఎన్నికల ముందు చెప్పినట్టుగా ఎన్నికల తర్వాత గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయిం చామని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో ఇప్పటికే అనేక సంక్షేమ పథకాలు కొనసాగిస్తూ అభివృద్ధి విషయంలో కూడా రాజీపడకుండా నిధులు కేటాయిస్తూ ముందుకువెళ్తోందని, ఇటీవలే సన్నవడ్లకు సంబంధించి ప్రతి రైతు ఖాతాలో 500 బోనస్ చెల్లించామని గుర్తు చేసారు. నియోజకవర్గ ప్రజకు ప్రణవ్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు

